

ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

ఎమ్మెల్యే 'పల్లా'ను కలిసిన జేఏసీ నాయకులు

పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని వినతి

జనగామ చౌరస్తా: జనగామ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జిల్లా జేఏసీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలు గడిచి నెల రోజులైన సందర్భంగా కలిశామన్నారు. పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. జిల్లా దవాఖానలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ పరికరాలు ఏర్పాటు చేసి, వైద్య సేవల తీరు మరింత మెరుగుపర్చాలని అడిగినట్లు పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ దవాఖానలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా దవాఖానను శుక్రవారం సందర్శిస్తానని, సూపరింటెండెంట్‌తో కూడా మాట్లాడుతానని తెలిపారన్నారు. దీంతో ఎమ్మెల్యే పల్లాకు జేఏసీ నాయకులు ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో తుంగ కౌశిక్, దికొండ హరీశ్, మహ్మద్ ఇమ్రాన్, కొయ్యడ రవి ఉన్నారు.

5వ తరగతి ప్రవేశ దరఖాస్తులకు రేపు ఆఖరు

ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

జనగామ చౌరస్తా: జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాల బాలికల)లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశం పొందే వారు ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్/కాలేజీల జనగామ జిల్లా సమన్వయ అధికారి, ప్రిన్సిపాల్ కనగాల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ https/:tswreis.ac.in లేదా https/tgtguru kulam.telangana.igov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 180042545678 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి, జనవరి 18: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో 2024-25 విద్య సంవత్సరానికి 6, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125 ఓసీలకు రూ. 200 అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఫిబ్రవరి 22 వరకు (http telanganams.(gg.gov.in) పేరా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 7న ఉదయం 10 నుంచి 12గంటల వరకు, 7నుంచి పదో తరగతిలో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9247 992045లో సంప్రదించాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

లింగాలఘనపురం, జనవరి 18: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుందారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వల్లాల నరేశ్ ఈ నెల 15న గొలనుకొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. నరేశ్ మృతితో కుటుంబంలో విషాదం నెలకొన్నది. పార్టీలో చురుకైన కార్యకర్తను పోగొట్టుకున్నామని నాయకులు సంతాపం ప్రకటించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి రూరల్, జనవరి 18 : మండలంలోని శాతాపురం శివారు దుబ్బతండా ఎస్సీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుగులోత్ రాములు, నవ తెలంగాణ విలేకరి దేవోజీ తల్లి దూలమ్మ బుధవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఎంజీఎం దవాఖానలో మృతి చెందింది. కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నవీన్, వెంకన్న, మాజీ సర్పంచులు, ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులి గణేశ్, సర్పంచులు, బంజారా సంఘం, సీపీఎం నాయకులు దూలమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

23 వరకు ఎన్ఆర్ఎస్ కరెక్షన్‌కు అవకాశం

మహబూబాబాద్ రూరల్, జనవరి 18 : పదో తరగతి వార్షిక పరీక్షల కోసం సంబంధిత పాఠశాల విద్యార్థుల ఎన్ఆర్ఎస్ కరెక్షన్‌కు ఈ నెల 23 వరకు అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన అంశాలు, మీడియం, సబ్జెక్ట్ అంశాల్లో తప్పులుంటే యుడైస్ ద్వారా కరెక్షన్ చేసి ఎంఈవోల సంతకంతో డీఈవో కార్యాలయానికి అందజేయాలన్నారు.

మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యం

- ఇక ఆన్‌లైన్‌లో సంఘాల సమాచారం
- డీఆర్డీవో మొగిలప్ప



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్డీవో మొగిలప్ప

బచ్చన్నపేట, జనవరి 18: మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సంఘాల పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నట్లు డీఆర్డీవో మొగిలప్ప తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఏపీఎం నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నేషనల్ రూరల్ లైవ్‌లీవుడ్ మిషన్ జాతీయ జీవనోపాదుల మిషన్ ఆధ్వర్యంలో లోకస్ ఆఫ్‌పై వీవోఏలకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక లావాదేవీలను ఈ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని, త ద్వారా సంఘాల్లో మరింత పారదర్శకత పెరుగుతుందన్నారు. లావాదేవీలను ప్రతి నెలా మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలన్నారు. సి బ్బంది విధుల్లో ని ర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. మహిళలు ఆర్థికంగా మరింత ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రచన మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో అదనపు డీ ఆర్డీవో నూరొద్దీన్, డీపీ ఎం వినత, డీఎంజీ గోవర్ధన్, శ్రీనిధి ఏజీఎం రజిత, సీసీలు సత్యనారాయణ, తిరుమల, విజయలక్ష్మి, నర్సింహులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

- త్వరలో మెగా టోర్నమెంట్ నిర్వహిస్తాం
- జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

మాట్లాడుతున్న జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, జనవరి 18: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను మరింత ప్రోత్సహిస్తానని, ఇందుకు త్వరలో మెగా క్రీడోత్సవాలు నిర్వహిస్తామని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.15వేలు, ద్వితీయ జట్టుకు రూ.10 వేలు గురువారం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవాలని, అప్పుడే తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు వస్తుందన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రంథాలయం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి క్రీడలు ఎంతో దోహద పడుతాయన్నారు. కార్యక్రమంలో విండో చైర్మన్ మల్గ శ్రీశైలం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతి, సర్పంచ్ సాదం మనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి గువ్వల మల్లేశ్, నాయకులు యాదగిరి, వెంకటేశ్, ఎడ్ల రాజు, బోయిని జంపి పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఎడ్ల ఉమేశ్ జట్టును, ద్వితీయ బహుమతి గెల్చుకున్న బండ్ల గూడెం గ్రామ సుమన్ జట్టును జడ్పీటీసీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని సూచించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న పరశురాం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

లింగాలఘనపురం, జనవరి 18: మండలంలోని కళ్లెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు దాత మబ్బు పరశురాం గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదే పాఠశాలలో చదువుకున్న తాను విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మబ్బు కన్నయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు కరుణాకర్, మహేశ్, క్రాంతికుమార్, అశోక్, కరుణాకర్, నాగేశ్, నవీన్, కన్నీ, అనిల్, చందు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 18: మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి రైల్వే గేటు రోడ్డులో డివైడర్‌పై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షుడు పొన్న భిక్షపతి ఆధ్వర్యంలో గురువారం జడ్పీటీసీ రవి, సర్పంచ్ తాటికొండ సురేశ్ కుమార్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పొన్న రవి, పొన్న ఉపేందర్, పొన్న సత్యనారాయణ, పొన్న శేఖర్, పొన్న రాజశేఖర్, పొన్న రమేశ్, డిశ్ శ్రీను, జీ ఏసుబాబు పాల్గొన్నారు.

జాతరలో షాపుల ఏర్పాటుకు రేపు టెండర్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాజ్‌కుమార్

చిల్పూరు, జనవరి 18 : మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో బెల్లం, కొబ్బరికాయాలు, కోళ్లు, హోటల్, మద్యం షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఆస్తకి ఉన్న వారు ఈ నెల 20న నిర్వహించనున్న టెండర్‌లో పాల్గొనవచ్చని జాతర చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో శివరాత్రి సాలయ్య, గనగోని నవీన్‌కుమార్, వీఆర్ నారాయణ, జంపులు, దోకి శ్రీను, ఆవుల లింగయ్య, నరగోని వెంకన్న, ఉద్దెమారి అనిల్, బోడపట్ల అనిల్, కస్తురి కొమురయ్య, నారగొని పరమేశ్, బీమగొని శేఖర్, పవన్, రాజారపు విరయ్య, దామెర రాజు, పెరుక శంకర్, గొల్లపెల్లి వాసు, బుర్ర కోటిలింగం, దండిగ లింగయ్య, కట్ట ఎల్లయ్య పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేయాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

డ్రైనేజీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 18: కల్వర్టుల వద్ద సిల్ట్‌ను తొలగించాలని, మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ మున్సిపల్ అధికారులకు సూచించారు. జనగామ పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఆర్టీసీ చౌరస్తా నుంచి హైదరాబాద్, హనుమకొండ రోడ్డులో ఉన్న డ్రైనేజీలను పరిశీలించి మాట్లాడా రు. అధునాతన పద్ధతిలో కల్వర్టులను శుభ్రం చేయడానికి అవసరమైన పరికరాలను సమీకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, జనవరి 18: జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన యువకులు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2024లో భాగంగా ఈ నెల 6న జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, తహసీల్దార్, ఎంపీడీవో, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో), జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితాను ఇప్పటికే ప్రకటించామన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం ఫారం-6, అభ్యంతరాల నమోదుకు ఫారం-7, సవరణల కోసం ఫారం-8 ద్వారా ఈ నెల 20, 21 తేదీల్లో (శని, ఆదివారం) సంబంధిత పోలింగ్ బూత్ లెవెల్ అధికారి (బీఎల్వో) వద్ద ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 2 వరకు సంబంధిత బూత్ లెవెల్ అధికారి (బీఎల్వో) లేదా సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి/ తహసీల్దార్ వద్ద కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి : తహసీల్దార్

బచ్చన్నపేట : మండలంలో 18ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాలు, జీపీల్లో అందుబాటులో ఉంటారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'బయో గుళికల'పై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 18: జిల్లాలో ప్రస్తుతం వరి నాట్లు వేసిన రైతులు 'బయో గుళికల'పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని రకాల గుళికలను సంచుల్లో తీసుకొచ్చి, ఇవి బయో గుళికలు అని, ఇవి వాడడం వల్ల వరిలో అధిక దిగుబడి వస్తుందని రైతులను నమ్మించి విక్రయించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో ఇప్పటికే జిల్లా వ్యవసాయశాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నా, కొందరు రైతులు వాటిని కొనుగోలు చేసి మోసపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఏ రకమైన బయో గుళికలు లేదా బయో ఉత్పత్తులు నేరుగా గ్రామాలకు తీసుకొచ్చి, రైతులకు విక్రయించే అనుమతి ఏ కంపెనీకి లేదని గుర్తు చేశారు. ఒకవేళ ఏదైనా కంపెనీకి అనుమతి ఉంటే, వాటిని కేవలం లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద మాత్రమే ఉంటాయన్నారు. ఈ విధంగా ఎవరైనా గ్రామాలకు వచ్చి నేరుగా రైతులకు బయో గుళికలు విక్రయిస్తే సంబంధిత మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

'పీఎం సురక్ష బీమా యోజన'కు దరఖాస్తు చేసుకోవాలి

జనగామ చౌరస్తా, జనవరి 18: ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన లేదా అంగవైకల్యం పొందిన కార్మికులు వారి నామినీలు 'ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన' కింద ఎక్స్‌గ్రేషియా పొందేందుకు ఫిబ్రవరి 19లోపు జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సహాయ కార్మికశాఖ అధికారి ఆర్ కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 2022 మార్చి 31 వరకు ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకున్న కార్మికులు లేదా వారి నామినీలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు రూ.2 లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం అందిస్తుందన్నారు. దరఖాస్తుతో పాటు కార్మికుడి మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఈ-శ్రమ్ కార్డు, ఎఫ్ఐఆర్, పంచనామా, పోస్ట్‌మార్టం రిపోర్టు, వైద్య ధ్రువీకరణ పత్రం, నామినీ బ్యాంకు వివరాలు జత చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు కార్యాలయం సిబ్బంది సెల్ నంబర్ 94925 55275, 918207 3288లో సంప్రదించాలన్నారు.

నివాళులర్పిస్తున్న సారంగపాణి

మృతుడి కుటుంబానికి పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 18: మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన పంచల వెంకటయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటయ్య మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. వారి వెంట మాజీ ఉపసర్పంచ్ సత్తు రవి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, కడియం సోషల్ మీడియా ఇన్‌చార్జి భాస్కుల సమ్మయ్య, పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్, మున్నూరు కాపు సంఘ నాయకులు జాబు శంకరయ్య, లక్ష్మీనారాయణ, సారయ్య, సత్తు అనిల్, భారతపు మల్లయ్య, చేపూరి కొమురయ్య ఉన్నారు.

నగదు అందజేస్తున్న యూత్ సభ్యులు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూరు, జనవరి 18 : మండల కేంద్రంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, గురువారం గ్రామానికి చెందిన వివేక్ యూత్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి పుప్పాల రవికుమార్, తాళ్లపెల్లి క్రాంతికుమార్, తాళ్లపెల్లి రాజు, కొత్తపల్లి యాకరాజు, నర్మెట రంజిత్‌కుమార్, నాగవెల్లి రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గూడూరు, జనవరి18 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన ఘటన మండలంలోని వాయిల్‌బంధం గ్రామ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నాయకపల్లి గ్రామానికి చెందిన బిర్రు ఉప్పలయ్య(50) పక్కన ఉన్న బొల్లేపల్లి గ్రామంలో గేదెల కాపరిగా పనిచేస్తున్నాడు. బుధవారం మండలంలోని గుండెంగ గ్రామంలో ఓ శుభకార్యానికి బైక్‌పై వెళ్లి రాత్రి సమయంలో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వాయిల్‌బంధం సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడి చనిపోయాడు. అతడికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మహబూబాబాద్ రూరల్, జనవరి 18 : రైలు కింద పడి ఒకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం పట్టణంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వేంనూరు గ్రామానికి చెందిన భాషబోయిన యాకన్న పట్టణంలో ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. ఇంట్లో ఘర్షణ పడి మనస్తాపంతో గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతడి రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

సర్పంచుల పదవీకాలం పొడిగించాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచులు

పాలకుర్తి రూరల్, జనవరి 18: ఫిబ్రవరి ఒకటి వరకు సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున, పదవీకాలం పొడిగించాలని కోరుతూ మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సర్పంచులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, ఎంపీడీవో వనపర్తి ఆశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతారావు ఆధ్వర్యంలో గురువారం వారు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. కరోనా సమయంలో సర్పంచులంతా తీవ్రంగా నష్టపోయారని, పెండింగ్ బిల్లుల విడుదలకు కృషి చేయాలని కోరారు. ప్రత్యేకాధికారుల పాలన కాకుండా సర్పంచును పర్సన్ ఇన్‌చార్జిగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఇమ్మడి ప్రకాశ్, ముస్కు చంద్రబాబు, నకీర్త యాకయ్య, మల్యాల పర్శరాములు, గిరగాని హేమలతాకుమార్, పోగు రాజేశ్వరీ శ్రీనివాస్, మంద కొమురయ్య, భూక్యా శ్రీనివాస్, చెరిపెల్లి రజితా అనిల్, సోమ శ్రీనివాస్, కొత్త ఇంద్రారెడ్డి, మేడిద రజితా సమ్మిరెడ్డి, జీ వాలునాయక్ పాల్గొన్నారు.

నేడు కు.ని ఆపరేషన్లు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 18: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో నేడు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించనున్నామని, ఇందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జనార్దన్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని దవాఖానతో పాటు తాటికొండ, ఇప్పగూడం, చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామ పీహెచ్‌సీ కలుపుకొని ప్రతి 15 రోజులకోసారి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల క్యాంపు నిర్వహించేందుకు, ప్రతి క్యాంపులో 25 నుంచి 30 మంది వరకు ఆపరేషన్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. కు.ని. చేయించుకొనే వారు ఒకరోజు ముందు దవాఖానలో ఉండాల్సి ఉంటుందని, అన్ని పరీక్షలు చేశాక, మరుసటి రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు ఆపరేషన్లు చేస్తామన్నారు. డీపీఎల్ ద్వారా 10 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తవుతుందని, చేయించుకున్న వారిని ఒకరోజు వైద్యుల పర్యవేక్షణలో ఉన్న తర్వాత సర్టిఫికెట్ అందించి ఇంటికి పంపిస్తారన్నారు. శుక్రవారం 25 మందికి ఆపరేషన్లు చేయనున్నట్లు డాక్టర్ జనార్దన్ పేరొన్నారు.

చిల్పూరు బాలవికాస నీటి ప్లాంట్‌కు అవార్డు

ఉత్